సభలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

బలహీన వర్గాల కోసమే సన్నబియ్యం పంపిణీ

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నేరేడుచర్ల, మార్చి 30: బలహీన వర్గాల ప్రజల కడుపు నింపేందుకే సన్నబియ్యం పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్‌లో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పథకం ప్రారంభోత్సవానికి తన నియోజకవర్గమే కేంద్రం కావడం గర్వ కారణంగా ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా దొడ్డు రకం బియ్యం ఇస్తున్నా ఉప యోగం లేకుండా పోయిందని, లబ్ధిదారులు అనేక మంది తినలేక బయట విక్రయిస్తున్నా రని తెలిపారు. ప్రభుత్వం ఈ పథకంపై రూ.10,665 కోట్లు ఖర్చు పెట్టినా ప్రయో జనం లేకుండా పోయిందన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క చొరవతో దొడ్డు రకం బియ్యం బదులు సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. రేషన్ కార్డుల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని, త్వరలో అర్హులందరికీ కార్డు లు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాగా, హుజూర్ నగర్‌కు అగ్రికల్చర్ కళాశాల, జిల్లాకు జవ హర్ నవోదయ విద్యాలయం మంజూర య్యాయని.. కోదాడ నియోజకవర్గంలో వాటిని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రె డ్డిని మంత్రి ఉత్తమ్ కోరారు. తదనంతరం సీఎం తన ప్రసంగంలో అగ్రికల్చర్ కళాశాల కేటాయిస్తామని, మిగిలినవి తదనంతరం పరి శీలిస్తామని ప్రకటించారు. సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ సుఖేం దర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, ఎమ్మెల్యేలు పద్మావతి, బత్తుల లక్ష్మారెడ్డి, మందుల సామేల్, వేముల వీరేశం, బీర్ల అయిలయ్య, బాలునాయక్, అనిల్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌యాదవ్, ఎంపీలు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమా ర్‌రెడ్డి, బలరాంనాయక్, డాక్టర్ మల్లు రవి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సల హాదారులు వేణుగోపాల్, వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి,

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ, సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

కవులు, కళాకారులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

విశ్వావసు నామ సంవత్సరంలో అందరికీ మేలు జరుగాలి

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి, మార్చి 30: విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరికీ మేలు జరుగా లని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆకాంక్షించారు. ఉగాది పండుగను పురస్కరించుకొని నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో పురోహితు లతో పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం బాలూ మాస్టర్ శిష్యబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన శాస్త్రీయ నృత్యాలు, తిరుమల మానస వేణు సంగీత విభావరి అలరిం చాయి. అనంతరం తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన కవులు, కళాకారులను ఘనంగా సన్మానించి ఉగాది పురస్కారాలు, జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరే షన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్యగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, సింగం రామ్మో హన్, కంచనపల్లి రవీందర్‌రావు, కొడూరు సత్యనారాయణ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ ఎంపీపీ కరీం పాషా, నల్లగొండ, తిప్పర్తి మండలాల పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, దేప వెంక ట్‌రెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్‌రెడ్డి, మారగోని గణేశ్, సింగిల్ విండో చైర్మన్ దొంటి శ్రీనివాస్, వంగాల సహదేవ్‌రెడ్డి, ఉట్కూరి సందీపరెడ్డి, గుండెబోయిన జంగయ్య, కోట్ల జయపాల్, కందుల లక్ష్మయ్య, కౌకూరి వీరా చారి, సూర మహేశ్ పాల్గొన్నారు.

గడియారం సెంటర్‌లో ఉగాది పచ్చడి పంణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ప్రకృతి పానీయాలతో ఆరోగ్యం

మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

రామగిరి, మార్చి 30 : ప్రకృతి పానీ యాలు సేవించడం ద్వారా ఆరోగ్యాన్ని పరిర క్షించుకోవచ్చని మాజీ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. విశ్వావసు నామ సంవ త్సర ఉగాది వేడుకలను పురస్కరించుకొని టీఎస్‌యూటీఎఫ్, జనవిజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో గడియారం సెంటర్‌లో ఆదివారం 'ప్రకృతి పానీయాలు సేవిద్దాం – శీతల పానీ యాలు మానేద్దాం' నినాదంతో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలో లభించే కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, మజ్జిగ వంటివి తాగడం వల్ల శరీరాన్ని చల్లబర్చి ఆరోగ్యాన్ని కాపాడు తాయన్నారు. ఉగాది పచ్చడిలో ఉండే షడ్రు చుల వల్ల మన ఆరోగ్యానికి మేలు చేస్తాయ న్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేశ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేశ్‌గౌడ్, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బక్కా శ్రీనివాసాచారి, పెరుమళ్ల వెంకటేశం, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, జిల్లా కార్యదర్శి నలపరాజు వెంకన్న, వివిధ సంఘాల నాయ కులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ..

మిర్యాలగూడ : టీఎస్‌యూటీఎఫ్ మిర్యా లగూడ డివిజన్‌శాఖ ఆధ్వర్యంలో పట్టణం లోని టీచర్స్ భవనంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసాచారి, రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా కార్యదర్శులు శ్రీని వాస్‌రెడ్డి, చిన వెంకన్న, వేదశ్రీ, నాయకులు జగదీశ్‌చంద్ర, రమణారెడ్డి, కేశవులు, మంగ్యానాయక్, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, కోడిరెక్క జయరాజు, నెహ్రూ, రజియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్‌గౌడ్

గుర్రంపోడులో క్రీడాపోటీలు ప్రారంభం

గుర్రంపోడ్, మార్చి 30: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ 8వ వార్షికో త్సవం సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ, బ్యాట్‌మెంటన్ పోటీలను ఆదివారం మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు తగుళ్ల సర్వయ్య, జాల చిన్న సత్తయ్య యాదవ్, షేక్ సయ్యద్‌మియా, పగిళ్ల లాలయ్య, కుప్ప అమరేందర్, చాడ చక్రవర్తి, రావుల ఏడుకొండల్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్
- సీఎం పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

కొండమల్లేపల్లి, మార్చి 30 : హుజూర్‌న గర్ నియోజవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యట న సందర్భంగా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామిక మని ఆ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. ప్రజలకిచ్చిన హామీ లను అమలు చేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి సభలో నిరసన తెలుపుతారని భావించిన పోలీసులు ఆదివారం బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేష న్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆప లేరన్నారు. బీఆర్ఎస్ నాయకులు అరెస్టులకు భయపడరని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమ లయ్యేంత వరకు పోరాడుతామని పేర్కొ న్నారు. అరెస్ట్ అయిన వారిలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రమావత్ శ్రీనునాయక్, మాజీ సర్పంచ్ రమావత్ దీప్లానాయక్, శంకర్‌నా యక్, లచ్చీరాంనాయక్, బా లూనాయక్, ఆంబోతు శంకర్‌నాయక్, హనుమంత్ నాయక్, మునినాయక్ ఉన్నారు.

కొండమల్లేపల్లిలో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

హాలియా : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హుజూర్‌నగర్ పర్యటన నేపథ్యంలో ఆది వారం బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలిం చారు. అయితే ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకు లను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేయడమే అని పలువురు నాయకులు పేర్కొన్నారు. అనంతరం నాయ కులను వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

గుర్రంపోడ్ : మండలంలోని పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఆదివారం తెల్లవారుజామునే ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండ లాధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీ లను అమలు చేయాలని హుజుర్‌న గర్‌కు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు ఎక్కడ నిల దీస్తారోననే భయంతోనే అరెస్ట్ చేశా రని పేర్కొన్నారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని పేర్కొన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న, నాయకులు కామల్ల రాములు, షేక్ సిరాజ్, పోలేపల్లి యాదయ్య, వెంకట్‌రెడ్డి, కూనూరు సైదిరెడ్డి, కంచాని చంటి, దోటి గణేశ్, ఖాసీం, మేడి లింగయ్య, శివ, కుందారపు యాదగిరి, భైషయ్య, యాద గిరి ఉన్నారు.

చిట్యాల : మండలానికి చెందిన బీఆర్ఎస్, సీపీఎం నాయకులను పోలీసులు ముంద స్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగ స్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, నాయకులు అశోక్, ఎల్లయ్య, సీపీఎం నాయకుడు జిట్ట నగేశ్ ఉన్నారు.

మాజీ సర్పంచుల అరెస్ట్

త్రిపురారం : తమకు రావాల్సిన బిల్లుల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తారనే అనుమానంతో పోలీసులు కంపాలపల్లి మాజీ సర్పంచ్ మట్టయ్య, సత్యనారాయణపురం మాజీ సర్పంచ్ మద్దూరి శ్రీను, చిమట మట్ట య్యను ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనం తరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

తిరుమలగిరి(సాగర్) : సూర్యాపేట జిల్లాలో సీఎం పర్యటన సందర్భంగా పోలీ సులు మండలానికి చెందిన బీఆర్ఎస్వీ, దళిత సంఘాల నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

చండూరు : మండల బీఆర్ఎస్వీ నాయకు లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేష న్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు పనస లింగ స్వామి గౌడ్, వెంకన్న, గణేశ్, శేఖర్ ఉన్నారు.

దామరచర్ల : మండలంలోని బీఆర్ఎస్, సీపీఎం నాయకులను ఆదివారం వాడపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు లింగా రెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి దయా నంద్ మాట్లాడుతూ జిల్లాకు మంత్రులు వచ్చిన ప్రతి సారి ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. అరెస్ట్‌లతో సమస్యలు పరిష్కారం కావనీ నిజ మైన ప్రజాపాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు.

సీపీఎం, ఎమ్మార్పీఎస్ నాయకుల అరెస్టు

కట్టంగూర్ : మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన బీఆర్ఎస్, సీపీఎం, ఎమ్మార్పీ ఎస్ నాయకులను పోలీసులు ఆదివారం తెల్ల వారుజామున అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో ఇటికాల సురేందర్, మేడి శ్రీను, విజ యకుమార్, మునుగోటి ఉత్తరయ్య, శేఖర్, యాదయ్య ఉన్నారు.

కట్టంగూర్ : ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

దామరచర్ల : పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు

చండూరు : పోలీస్ స్టేషన్‌లో ఉన్న బీఆర్ఎస్వీ నాయకులు

చలి వేంద్రం ప్రారంభం

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 30 : మండలంలోని అంగడిపేట స్టేజీ, పీఏపల్లి మండల కేంద్రంలో సూర్య ఆస్పత్రి ఎండీ పాల్వాయి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన చలివేంద్రాన్ని ఆది వారం మాజీ ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తేరా సత్యనా రాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మణిపాల్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, గొర్ల శ్రీనువాస్, పేర్ల లక్ష్మయ్య, ముత్తయ్య , రామయ్య, మహేందర్, గొర్ల వెంకటయ్య పాల్గొన్నారు.

చలివేంద్రాన్నిప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి

మల్లాచారికి రాష్ట్ర ఉత్తమ అర్చక పురస్కారం

రామగిరి, మార్చి 30: కనగల్ మండలం దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రధానార్చకుడు నాగోజు మల్లాచారి రాష్ట్రస్థాయి ఉత్తమ అర్చక పురస్కారం అందుకు న్నారు. తెలంగాణ భాషా సాంస్కృ తిక శాఖ, దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా ఉత్తమ అర్చక పురస్కా రాలను ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో అందిం చారు. ఈ సందర్భంగా మల్లాచారికి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, దేవా దాయ ధర్మదాయశాఖ కమిషనర్ శ్రీధర్, అధికారులు పురస్కారం అందించారు. పురస్కారం అందుకున్న మల్లాచారిని విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా ప్రచార కార్యదర్శి బొడ్డుపల్లి రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శి పెందోట సోముతోపాటు పలువురు అభినందించారు.

పురస్కారం అందుకుంటున్న మల్లాచారి

గుంతలమయంగా పరడ-ఈదులూరు లింకు రోడ్డు

కట్టంగూర్, మార్చి 30 : మండలంలోని పరడ, ఈదులూరు గ్రామాల మధ్య ఉన్న లింకు రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. ఈ డొంక మార్గాన్ని పాలకులు, అధికారులు పట్టించు కోకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా రైతుల పొలాలు ఉండగా నిత్యం రైతులు తమ పొలాలకు వెళ్తేందుకు ఈ మార్గంలోనే ప్రయాణిస్తుంటారు. పరడ గ్రామా నికి చెందిన మహిళలు ఈదులూరులో ఉన్న బ్యాంక్‌కు వెళ్లాలన్నా ఇదే దారి గుండా రాకపో కలు సాగిస్తున్నారు. ప్రస్తుతం రోడ్డు అధ్వాన్నంగా మారడంతో వాహన దారులు ప్రయాణం చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజాప్రతినిధులు స్పందించి బీటీ రోడ్డుగా మార్చాలని, చెక్‌డ్యాం వద్ద వంతెన నిర్మించాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

కంపచెట్లతో మూసుకు పోయిన పరడ–ఈదులూరు లింకు రోడ్డు

సాహితీమేఖల ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

రామగిరి, మార్చి 30 : సాహితీమేఖల ఆధ్వర్యంలో నల్లగొండలోని ఎస్‌బీఆర్ గార్డె న్స్‌లో ఆదివారం ప్రముఖ కవి మేరెడ్డి యాదగిరెడ్డి అధ్యక్షతన ఉగాది కవి సమ్మే ళనం, పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. అనంతరం పున్న అంజయ్య రచించిన నీలగిరి కవుల చరిత్ర–2, పున్నాశతం పుస్తకాలను ఆవిష్కరిం చారు. అనంతరం పలు రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి ఉగాది పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో సాహితీమే ఖల ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య, కవి సూలూరు శివసుబ్రహ్మణ్యం, చండూ రు సాహితీ మేఖల వ్యవహర్త మంచుకొండ చిన భిక్షమయ్య, తేజస్వినీ సాహితీ సంస్థ అధ్యక్షుడు పెందోట సోము పాల్గొన్నారు.

సాగర్ ఎడమ కాల్వలో యువకుడి గల్లంతు

నిడమనూరు, మార్చి 30 : నాగార్జునసా గర్ ఎడమ ప్రధాన కాల్వలో యువకుడు గల్లంతైన ఘటన మండలంలోని ముప్పా రం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. తమిళనాడు రాష్ట్రానికి చెందిన డి.పచాయప్పన్, విఘ్నేశ్‌తో పాటు మరికొందరు ముప్పారం గ్రామంలో ఉంటూ వరి కోత యంత్రం నడుపుతు న్నారు. ఆదివారం మధ్యాహ్నం వరి కోత పనుల నుంచి వచ్చిన పచాయప్పన్, అంబా రసన్ కాళ్లు చేతులు కడుక్కునేందుకు ఎడమ కాల్వలోకి దిగారు. పచాయప్పన్ ప్రమాదవ శాత్తు కాలుజారి కాల్వలో పడిపోయి నీటి ప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయాడు. అంబారసన్ కాల్వలోకి దూకి అతడిని కాపా డేందుకు యత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావు తెలిపారు.

క్రీడాపోటీలు

ఆత్మకూర్.ఎస్, మార్చి 30: మండల కేంద్రం ఆత్మకూర్.ఎస్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక యువత ఆధ్వ ర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తంగెళ్ల వీరా రెడ్డి, కాకి కృపాకర్‌రెడ్డి, పంది రామిరెడ్డి, జలగం మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా నూతన సంవత్సరాది ఉగాది

- ఆలయాల ఆవరణలో ఉగాది పచ్చడి పంపిణీ, పంచాంగ శ్రవణం

రామగిరి, మార్చి 30: తెలుగు నూతన సంవత్సరాది 'ఉగాది' వేడుకలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపు కొన్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వ హించడంతో పాటు అర్చకులు పంచాంగ శ్రావణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉగాది పచ్చడిని తయారు చేసి పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని విశ్వకర్మ భవ నంలో విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వ ర్యంలో సిద్ధాంతి బేతోజు సత్యనారాయణ పంచాగం ఆవిష్కించి, పంచాగ శ్రవణం నిర్వ హించారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సేవా భారతి, వికాస తరంగిని ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే వీరేశం నివాసంలో

నకిరేకల్ : స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్వగృహంలో ఏర్పాటు చేసిన ఉగాది వేడు కల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణం చేపట్టారు. రైతులకు, ప్రజ లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితా శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, నాయకులు చామల శ్రీని వాస్, పూజర్ల శంభయ్య, లింగాల వెంకటే శ్వర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల వ్యాప్తంగా విశ్వా వసు నామ సంవత్సర ఉగాది వేడుకలను సాంప్రదాయం బద్ధంగా జరుపుకొన్నారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం, బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొల్కులపల్లి యాదయ్య, యువజన నాయకుడు చెర్కు శ్రీరామ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేపట్టారు. ఆలయ ప్రధానార్చకుడు ఎల్వీ శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు.

కట్టంగూర్ : మండలంలోని పలు ఆల యాల ఆవరణలో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని సాయి మణి కంఠ, శివాంజనేయ ఆలయాల్లో సత్యనారా యణశర్మ, వనమ లింగయ్య, శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్ర మంలో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల : స్థానిక శివాల యంలో దౌలతాబాదు వాసుదేవశర్మ ఆధ్వ ర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. చిట్యాల జడ్‌పీహెచ్ఎస్‌లో ఆర్ఎస్ఎస్ ఆధ్వ ర్యంలో ఉగాది వేడుకలను, పంచాంగ శ్ర వణాన్ని నిర్వహించారు. కనకదుర్గ ఆలయం వద్ద ప్రమోద సాహితీ సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ : పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘం భవనంలో ఉగాది వేడుకలను నిర్వహించారు. పంచాంగం శ్రవణం చేశారు. కార్యక్రమంలో సంఘం కన్వీనర్ బావండ్ల పాండు, అధ్య క్షుడు జిల్లా రాంబాబు, ప్రధాన కార్యదర్శి రామప్రసాద్, నాయకులు రాపోలు వెంకటే శ్వర్లు, మిరియాల కృష్ణయ్య, కోడి జనార్దన్ పాల్గొన్నారు.



నకిరేకల్ : ఉగాది వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు



మర్రిగూడ : ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న చెర్కు శ్రీరామ్‌గౌడ్

మిర్యాలగూడ టౌన్ : గణేశ్‌మార్కెట్‌లో పంచాంగశ్రవణం చేస్తున్న పురోహితుడు

రాధాకృష్ణమూర్తికి ఉగాది పురస్కారం

మేళ్లచెర్వు, మార్చి 30: మేళ్లచెర్వులోని శ్రీరామ మందిరం అర్చకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మను ఉగాది పురస్కారం వరించింది. శ్రీ విశ్వావసు నామ సంవ త్సరం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీం ద్రభారతిలో ఆదివారం నిర్వహించిన కార్య క్రమంలో దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్ర టరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ ఆయనను ఘనంగా సన్మానించి పురస్కారం అందజేశారు. 76 మహా చండీయాగాలు చేసినందుకు అవార్డు అందుకున్నారు.

ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఓపెన్ జిమ్

నిడమనూరు, మార్చి 30 : మండలంలోని బంకా పురం గ్రామ ప్రభుత్వ పాఠ శాల ఆవరణలో అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యూరియా ఇండియా సాఫ్ట్ వేర్ కంపెనీ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ ఆర్థిక సహకా రంతో ఓపెన్ జిమ్, పిల్లల ఆటల పరికరాలను ఏర్పాటు చేశారు. వీటిని ఆదివారం డాక్టర్ మురళీకృష్ణ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామ న్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అమ్మనాన్న ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాల కృష్ణను వారు అభినందించారు. ఫౌండేషన్‌కు చిట్టిప్రోలు యాదగిరి రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉన్నం చిన్నవెంకటేశ్వర్లు, రాయపాటి పేరయ్య, పాంపాటి యాదగిరి, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కుక్కడపు రమేశ్, గుండం రాజు వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు రామారావు, సుదేశ్వరరావు, గుండా లింగయ్య, బండారు రామయ్య, బొంగరాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓపెన్‌జిమ్‌ను ప్రారంభిస్తున్న మురళీకృష్ణ, చిట్టిప్రోలు యాదగిరి

వివాహిత అదృశ్యం

నిడమనూరు, మార్చి 30 : ఉగాది పండుగ కోసం పుట్టింటికి వచ్చిన వివాహిత అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కనగల్ మండలం అమ్మగూడెం గ్రామానికి చెందిన కొండ శ